



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022



# వైసీపీ ప్రభుత్వానిది ఆదాయంలో ప్రగతా? అప్పుల్లో ప్రగతా?



*రాష్ట్ర సొంత రాబడులు కేవలం 36 శాతం మాత్రమే... 64 శాతం అప్పులు, కేంద్రం గ్రాంట్లే
*ఏడాదిలో చేయాల్సిన అప్పులు అయిదు నెలల్లోనే చేయడమే ఆర్థికాభివృద్ధా?
*జీఎస్టీ ఆదాయం జాతీయ సగటు కంటే రాష్ట్ర సగటు ఎక్కువయితే మౌలిక వసతుల కల్పన ఎందుకు చేయడం లేదు


శతఘ్ని న్యూస్: రాష్ట్రంలో జీఎస్టీ, ఇతర పన్నుల ద్వారా వచ్చే ఆదాయం జాతీయ సగటు కంటే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సగటు ఎక్కువగా ఉంది అని వైసీపీ ప్రభుత్వం ఘనంగా చెబుతోంది. అదే నిజమైతే ఆ పన్నులు చెల్లించిన సామాన్య ప్రజలకు, వ్యాపారులకు, పరిశ్రమల నిర్వాహకుల అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. జీఎస్టీ ఆదాయం గత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఆరు నెలలతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.6 వేల కోట్లు ఎక్కువగా వచ్చింది. అంటే ఎంతోమంది తమ రక్తాన్ని చెమటగా మార్చి పన్నులు చెల్లిస్తే – వారికి కనీస మౌలిక వసతుల కల్పనను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ రాష్ట్రం పారిశ్రామిక వ్యతిరేక విధానాల మూలంగా కొత్తగా పెట్టుబడులు కూడా రావడం లేదు. పెట్టుబడులు పెట్టాలని వచ్చే పారిశ్రామికవేత్తలు సైతం పాలక పక్ష వైఖరితో వెనక్కి వెళ్లిపోతున్నారు. ఈ మూడేళ్ళ పాలన కాలంలో ఎన్ని కొత్త పరిశ్రమలు, ఎన్ని వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయో చెప్పగలరా? ఇందుకు సమాధానం లేకపోగా రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి అద్భుతంగా ఉంది అని ప్రజలను మభ్యపెడుతున్నారు. కాగ్ లెక్కల ప్రకారం చూసినా.. గణాంకాలు పరిశీలించినా ఈ రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి– ఆదాయంలో కాదు అప్పుల్లోనే ఉంది అని అర్థం అవుతోంది. తొలి అయిదు నెలల్లో రూ.1,03,975 కోట్లు రాబడి సమకూరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా సమకూర్చుకొన్న ఆదాయం రూ.36,902 కోట్లు మాత్రమే. అంటే మొత్తం సమకూరిన రాబడిలో ఇది 36 శాతం మాత్రమే. అప్పులు రూ.44,593 కోట్లు కాగా, కేంద్రం గ్రాంట్లు, పన్నుల వాటా రూ.8,290 కోట్లు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.14,190 కోట్లు. అంటే అప్పులు, గ్రాంట్లు ద్వారా వచ్చింది 64 శాతం. ఇక ఇందులో ఆర్థికాభివృద్ధి ఏమిటో చెప్పాలి. బడ్జెట్ అంచనాల ప్రకారం ఆర్థిక సంవత్సరం మొత్తంలో చేయాల్సిన అప్పు మొదటి అయిదు నెలల్లోనే చేశారు. అంటే వైసీపీ ప్రభుత్వానికి అప్పులు చేయడంలో కూడా ఒక విధానంగానీ, బడ్జెట్ అంచనాలు పట్టించుకోవడంగానీ లేదు అని అర్థమవుతోంది. ప్రభుత్వ సొంత ఆదాయ మార్గాలు పెంచుకోకుండా అప్పుల మీద బండి లాగించాలని చూడటం వాస్తవం కాదా? పొరుగు రాష్ట్రాల్లో సొంత ఆదాయ మార్గాలు పెంచుకొంటున్నారు. అందుకనుగుణంగా పారిశ్రామిక, ఉపాధి అవకాశాల మెరుగుదలకు కావల్సిన విధానాలు అవలంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం కనీస అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజల నుంచి మాత్రం పన్నుల ఆదాయం జాతీయ సగటు కంటే ఎక్కువ రాబట్టాం అంటూనే ఎక్కడయినా పన్ను రాకుండా పోతుందేమో చూసి కఠినంగా ఉండండి అని ఆదేశాలు ఇస్తున్నారు. అంటే ఈ పాలకులకు ప్రజలకు కావల్సిన వసతులు, అభివృద్ధి మీద కంటే పన్నులు వసూలు మీదే శ్రద్ధ ఎక్కువగా ఉంది. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే మూడేళ్ళల్లో రాష్ట్ర ఆదాయాలు, అప్పులు, పెట్టుబడి వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని శ్రీ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## "నా సేన కోసం.. నా వంతు"కు రూ. 3.10 లక్షల విరాళం



★ శ్రీ దేగల మహేష్ ని అభినందించిన పీఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు

శతఘ్ని న్యూస్: "నా సేన కోసం.. నా వంతు.." కార్యక్రమం కోసం అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ దేగల మహేష్ గారు రూ. 3.10 లక్షలు డీ.డీ. రూపంలో జనసేన పార్టీకి విరాళంగా అందజేసారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపడుతూ జనసేనకు మద్దతుగా నిలబడుతున్న దేగల మహేష్ గారిని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన అనంతపూర్ యువ నాయకులు పాలగిరి చరణ్ తేజ గారు, కదిరి జనసేన పార్టీ మండలాధ్యక్షులు చిల్లా మహేష్ బాబు, జనసైనికులు పీ. శ్రీనివాసులు, చిల్లా చంద్రశేఖర్, కొట్టి కుమార్, బండి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 09 అక్టోబర్ 2022











# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022





## క్రియాశీలక సభ్యునికి మనోధైర్యాన్నిచ్చిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రాజమండ్రి సిటీ, స్థానిక 9వ వార్డు క్రియాశీలక కార్యకర్త గీసాల శంకర్ గత వారం పెయింటింగ్ వేస్తూ ప్రమాదావశాత్తు పడిపోవడం వలన కాలు ఫ్రాక్చర్ అయ్యినది. ఈ సమస్యను వార్డు జనసేన నాయకులు చౌకొండ మురళి సిటీ ఇంచార్జ్, అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించి ఆయనను జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, జనసేన పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ పరామర్శించి యోగక్షేమాలను కనుక్కొని ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు దాసరి గురునాధం రాజమండ్రి కార్పొరేషన్ కార్యదర్శి ప్రకాష్ నగర జనసేన నాయకులు రవికుమార్ గౌడ్, వార్డ్ జనసైనికులు పాల్గొన్నారు.



## నవరాత్రుల అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, స్వరూప నగర్లో దేవి నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు, నా సేన కోసం నా వంతు కమిటీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, రాజమండ్రి సిటీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాజమహేంద్రవరం నగర జనసేన పార్టీ ఇంఛార్జ్ అత్తి సత్యనారాయణ మరియు రాజామహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు వై.శ్రీను. ఈ కార్యక్రమంలో మామిడి నాగరాజు, భాగ్యలక్ష్మి దంపతులతో పాటు పొన్నాడ శ్రీనివాసరావు, గజ్జిరపు సూరిబాబు, తాటి సత్యనారాయణ, నల్లా చంద్రశేఖర్, యు.ప్రతాప్ తదితరులతో పాటు స్వరూప నగర్ గ్రామ ప్రజలు మరియు జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## టీమ్ పొలిటికల్ సేన లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించిన జనసేన నాయకులు

**టీమ్ పొలిటికల్ సేన లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించిన మేడ గురుదత్ ప్రసాద్**

శతఘ్ని న్యూస్: టీమ్ పొలిటికల్ సేన రెండవ వార్షికోత్సవం సందర్భంగా టీమ్ పొలిటికల్ సేన ఫౌండర్ మహేష్ కంబాల సమక్షంలో పోస్టర్, లోగో, వీడియో విడుదల చేసిన జనసేన పార్టీ రాజానగరం ఇంఛార్జి మేడ గురుదత్ ప్రసాద్.







**టీమ్ పొలిటికల్ సేన లోగో మరియు పోస్టర్ ఆవిష్కరించిన గంటా స్వరూపదేవి**

టీమ్ పొలిటికల్ సేన రెండవ వార్షికోత్సవం సందర్భంగా టీమ్ పొలిటికల్ సేన ఫౌండర్ మహేష్ కంబాల సమక్షంలో పోస్టర్, లోగో, వీడియో విడుదల చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూపదేవి.


ఈ సందర్భంగా వారికి జనసేన నాయకులు టీమ్ పొలిటికల్ సేన ఫౌండర్ మహేష్ కంబాల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ పొలిటికల్ సేన మెంబెర్స్ మరియు వారి బృందం పాల్గొన్నారు.



## తిరుమలనాధుని గంగాబాబు నూతన గృహప్రవేశ వేడుకలో జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, మధురుపూడి గ్రామానికి చెందిన ఎన్నారై జనసైనికుడు తిరుమలనాధుని గంగాబాబు నూతన గృహప్రవేశం కార్యక్రమనికి హాజరైన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప దేవి, విక్టరీ ఛానల్ అధినేత అడబాల సత్యనారాయణ, రాజానగరం మండలం జనసేన పార్టీ బత్తిన వెంకన్న దొర, కోరుకొండ మండల జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ ముక్క రాంబాబు, రాజానగరం మండల జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ నాగావరుపు భానుశంకర్, కోరుకొండ మండలం జడ్పిటిసి గా జనసేన పార్టీ తరుపున పోటీచేసిన అడబాల సత్యనారాయణ, రాజానగరం మండల కమిటీ కార్యదర్శి కవల శ్రీరామ్, రాజానగరం నియోజకవర్గం సీనియర్ నాయకులు కామిశెట్టి విష్ణు, బొబ్బరాడ వాసు, మధురుపూడి జనసేన పార్టీ నాయకులు ఆకుల ప్రసాద్, చల్లా ప్రసాద్ రాజానగరం జనసేన వీరమహిళ కామిశెట్టి హిమశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 09 అక్టోబర్ 2022




## జనంకోసం జనసేన 314వ రోజు

**వనరక్షణలో భాగంగా 1200 మొక్కల పంపిణీ**

శతఘ్ని న్యూస్: జగ్గంపేట, జనంకోసం జనసేన 314వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ మొక్కల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో గోకవరం మండలం, కామరాజుపేట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం 1200 మొక్కలు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 76095 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గోకవరం మండల కార్యదర్శి నీలం నాగేంద్ర, కామరాజుపేట గ్రామం నుండి నీలం నాని, రాజమంద్రపు వీర వెంకట సత్యనారాయణ, గుర్రం తాతాజీ, జాజుల అశోక్, ఏడాకుల లోవ శంకర్, ముక్కరాజు, కరణం వెంకట్, పరిపల్లి రాము, గుర్రం తాతాజీ, జెట్టి రాజు, సీతిన అనిల్, బలిరెడ్డి రాకేష్, గొంతిన వీర్రాజు, వెలుగుల రాజేష్, ఏడాకుల ప్రసాద్, నీలం రమేష్, మరిడీ రాజు, గుర్రం పెద్దకాపు, కరణం వెంకట రమణ, కొత్తపల్లి నుండి గ్రామ అధ్యక్షులు సోలా అంజిబాబు, మాదారపు ధర్మేంద్ర, మాదారపు విక్రమ్, పువ్వల శ్రీదేవి, వేముల దేవి, వేముల రమణమూర్తి, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ లకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా శనివారం కామరాజుపేట గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన గాఢ వీరబాబు కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.








## రాజానగరం మండల కమిటీ సమీక్షా సమావేశం

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, ఒక రాజకీయ పార్టీకి వెన్ను దన్ను అయ్యిన మండల కమిటీ నిర్మాణంలో భాగంగా రాజానగరం మండల కమిటీ సమీక్షా సమావేశం రాజానగరం మండల జనసేన పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప దేవి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి మైరెడ్డి గంగాధర్ మరియు రాజానగరం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు జనసేనతో చిల్లపల్లి 3వ రోజు

**రెడ్డి సామాజిక వర్గంలో కూడా జనసేనకు ఆదరణ**

**యువత అంతా చిల్లపల్లి వెంట**

**రైతులపై జిఎస్టి బారం**

**బీసీ, దళిత, రెడ్డి వర్గాల్లో చిల్లపల్లి శ్రీనివాసరావుపై బలమైన నమ్మకం**

**నిడమర్రు గ్రామ సమస్యలపై నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి స్పందన**

**“పల్లె పల్లెకు జనసేనతో చిల్లపల్లి” కార్యక్రమంలో భాగంగా 3వ రోజు మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామంలో పర్యటన.**

శతఘ్ని న్యూస్: మంగళగిరి, “పల్లె పల్లెకు జనసేనతో చిల్లపల్లి” కార్యక్రమం మంగళగిరి మండలం, నిడమర్రు గ్రామంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 3వ రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా రాజధాని గ్రామమైన నిడమర్రు లో రైతులను కలిసి వారి సమస్యల గురించి చర్చించడం జరిగింది. రైతులు వారి సమస్యలను చిల్లపల్లి శ్రీనివాసరావుకి వివరించారు. తదనంతరం రెడ్డి సామాజికవర్గ పెద్దలను కలిసి జనసేన పార్టీకి మద్దతు కోరగా గతంలో వైసీపీ గెలుపు కోసం కృషి చేసిన వారు కూడా రాబోయే ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో చిల్లపల్లి శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం కృషి చేస్తామని, ఈసారి జనసేన వెంట ప్రయాణిస్తామని తెలియజేశారు. అలాగే మాజీ జడ్పిటిసి కట్టెపోగు రత్న మాణిక్యంని వారి నివాసంలో కలిసి రానున్న రోజుల్లో జనసేన పార్టీకి పనిచేయాలని కోరారు. అలాగే దళిత కుల పెద్దలను కలిసి దళిత వర్గాల సమస్యలపై చర్చించడం జరిగింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలోపేతానికి పెద్దలందరూ సహకరించాల్సిందిగా కోరడం జరిగింది. అలాగే మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి కట్టెపోగు నవీన్ కుమార్ గారిని వారి నివాసంలో కలిసి గ్రామ సమస్యల గురించి చర్చించడం జరిగింది. అలాగే మంగళగిరి మండల సంయుక్త కార్యదర్శి నందిగం ప్రేమ్ కుమార్ ని వారి కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆధ్యంతం నిడమర్రు గ్రామంలో దళిత, బిసి, రెడ్డి వర్గాలలో అపూర్వ స్పందన రావడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పవన్ కళ్యాణ్ ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడానికి కృషి చేయాలని కోరారు. 3వ రోజు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల అందరికీ కూడా చిల్లపల్లి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా నాయకులు, ఎంటిఎంసి కమిటీ సభ్యులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మంగళగిరి నియోజకవర్గ మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాసం విభాగం కమిటీ సభ్యులు, మంగళగిరి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, చిల్లపల్లి యూత్ సభ్యులు, నిడమర్రు గ్రామ జనసైనికులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022


## చింతలపూడి నుండి ద్వారకాతిరుమల వరకు ఛలో మహా పాదయాత్ర



శతఘ్ని న్యూస్: చింతలపూడి, 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చైతన్యంతో జనసేనను గెలిపించాలి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టాలి అనే ఆశయంతో చింతలపూడి నుండి ద్వారకాతిరుమల ఆ ఏడుకొండల స్వామి వద్దకు పాదయాత్రను చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య ఆధ్వర్యంలో చింతలపూడి నుండి భారీ జనసమూహంతో పాదయాత్రను శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం, ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, ఉంగుటూరు నియోజకవర్గం జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేసిన రాజంపేట జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గ పరిధిలోని టి.సుండుపల్లి మండల కేంద్రం నందు జనసేపార్టీ నాయకులు రామశ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యువ నాయకులు అతికారి దినేష్ కి ఘనస్వాగతం పలికిన జనసేన నాయకులు మచ్చ లక్ష్మీ నారాయణ, ఆవుల నాగేంద్ర, జనసైనికులు, వివిధ మాధ్యమాల నేతలు, రామంజులు, చెన్నంశెట్టి వెంకట రమణ, సిద్ధూ, జగిలి వెంకట రమణ, రమేష్, ప్రజలందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జనసేపార్టీ కుటుంబ సభ్యులు మరియు అభిమానుల విజ్ఞప్తి మేరకు రాజంపేట నియోజకవర్గం టి.సుండుపల్లె నందు జరిగిన క్రికెట్ క్రీడాకారుల టోర్నమెంట్ కు జనసేన నాయకులు అతికారి దినేష్, రామ శ్రీనివాస్, ఆవుల నాగేంద్ర, షేక్ సలీమ్, వీరమహిళ రెడ్డిరాణి, జనసైనికులు, అభిమానులు, వివిధ వర్గాల నేతలు, శనివారం సాయంత్రం సుండుపల్లి నందు క్రీడాకారులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, టి.సుండుపల్లి జనసేనపార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం



శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, తెర్లాం మండలం, బూర్జవలస గ్రామానికి చెందిన రాంచరణ్(14) ఇటీవల హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు, బూరిపేట, బూర్జవలస,గ్రామ జనసైనికులు విషయం మండల జనసేన కార్యనిర్వహన కమిటీకి తెలియజేయడంతో, జనసైనికులు, మండల నాయకులు శనివారం బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ తరుపున రూపాయలు 10,000/- నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మరడాన రవి, ఆర్.పి రాజు, రాజు, ఆర్కే నాయుడు, ఉమామహేశ్వరావు, ప్రవీణ్, రెడ్డి లక్ష్మునాయుడు, ప్రసాద్, బూరిపేట జనసైనికులు బొత్స రమణ, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 09 అక్టోబర్ 2022






## కుప్పంలో నా సేన కోసం నావంతు

శతఘ్ని న్యూస్: కుప్పం నియోజకవర్గం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్ సూచనలతో, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ డా. మద్దినేని వెంకట రమణ పర్యవేక్షణలో శనివారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రాళ్లబూదుగూరు పరిసర ప్రాంతాలలో నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని కుప్పం నియోజకవర్గం జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రామమూర్తి, సంయుక్త కార్యదర్శులు వేణు, రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి వామనమూర్తి, కుప్పం నియోజకవర్గ ఐటి వింగ్ కోఆర్డినేటర్ మధు, మండల కార్యవర్గ సభ్యులు సంపత్ మరియు జనసైనికులు పాల్గొనడం జరుగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

## గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 19వ రోజు




శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 19వ రోజు కార్యక్రమంలో భాగంగా వీరఘట్టం మండలం జనసైనికులు కె.ఇచ్చాపురం గ్రామ పంచాయతీలో పర్యటించడం జరిగింది. గిరిజనులు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు నుండి విద్యుత్ బిల్లులు, మొదలుకుని, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ చార్జీల వరకు అన్నింటిపైనా కూడా అధిక చార్జీలు వసూలు చేసి సామాన్యుడిని దోచుకొని తింటున్నారని, పేద ప్రజలకు రేషన్ బియ్యం తప్ప మరేమీ ఇవ్వడం లేదని, గిరిజన ప్రజలు జనసైనికులకు మొర పెట్టుకున్నారు. జనసైనికులు మత్స పుండరీకం, జనసేన జాని మాట్లాడుతూ... జనసేన పార్టీ గెలిస్తే ఉచిత గ్యాస్, మహిళా బ్యాంక్ అకౌంట్ లో రేషన్ కి బదులు 2500 నుండి 3500 రూపాయల వేస్తారు, మహిళలకు 33% రిజర్వేషన్, కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య, పంటలకు గిట్టుబాటు ధరలు, కోల్డ్ స్టోరేజ్ గుడాములు నిర్మాణం, ఇంటి నిర్మాణానికి ఉచిత ఇసుక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తి గోపాలకృష్ణ, కర్ణేన సాయి పవన్, కంటు మురళి, దూసి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులందరూ వైఎస్సార్సీపీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏజెంట్లుగా మారారు



**ప్రజలకు బురదనీరు ఇస్తూ మీరు ఉత్సవాలు జరుపుకుంటారా?**
**ప్రభుత్వమే వందరూపాయుల లక్కీడ్రా టిక్కెట్లు పెట్టి వాలంటీర్లు ద్వారా ప్రజలకు బలవంతంగా అమ్మించటం అమానుషం**
**చారిత్రక విజయనగర ఘన సంస్కృతీ చిహ్నాలకు పేర్లు మార్చి వైఎస్సార్సీపీ నాయకుల పేర్లు పెడతారా?**
**ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించి మీరు ఉత్సవాలు చేసుకోండి**
**జనసేన నాయకులు ఆదాడ మోహనరావు**

శతఘ్ని న్యూస్: విజయనగరం, జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు అధికార పార్టీపై మరోసారి విరుచుకుపడ్డారు. శనివారం వారి కార్యాలయంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ విజయనగరంలో ఓ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీగా మారిందని, దీనికి జిల్లా అధికారులందరూ వత్తాసు పలుకతున్నారని దుయ్యబట్టారు. రవాణాశాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీడ్రా పేరుతో, వాలంటీర్లు ద్వారా ప్రజలకు బలవంతంగా టిక్కెట్లు ఆమ్మించటం అమానుషమని, ఉత్సవాల పేరుతో పాడైపోయిన రోడ్లను పెద్ద పెద్ద కన్నాలు పెట్టీ, ఫ్లెక్సీలు నిషేదమని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ప్రకటించినా పార్టీ ప్రచారానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా కనీసం ప్రజలకు తాగడానికి మంచినీళ్ళ కూడా ఇవ్వకుండా పట్టణమంతా బురదనీరు ఇచ్చి ప్రజలప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అధికారులపై మండిపడ్డారు. చారిత్రక నగరమైన విజయనగరం సంస్కృతీ చిహ్నాలకు నగర అభివృద్ధి పేరుతో ఇప్పటికే మూడులాంతర్లను కూల్చివేసి తూట్లు పొడిచారని, విజయనగరం జిల్లాలో ప్రజలందరికీ తెలిసిన నానుడి, మహారాజ హాస్పటల్ కు రాత్రికి రాత్రే పేరుమర్చాల్సిన అవసరం ఏమొచ్చిందని,1983లో శిలాఫలకం పైన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అని ఉంటుందని గుర్తుచేశారు. ప్రజలందరూ ఊరుకుంటే విజయనగరం కోటకు, గంటస్థంభంకు, పెద్ద చెరువుకు, అయ్యకొనేరు గట్టుకు, సంగీత కళాశాలకు, గురజాడ అప్పారావు గృహానికి కూడా మీ వైఎస్సార్సీపీ పార్టీ నాయకుల పేర్లు పెట్టేలా ఉన్నారని, ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, ముందు ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించి, మీ ప్రచార వ్యాపారాలు చేసుకోవాలని వైఎస్సార్సీపీ నాయకులకు, అధికారులకు హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు వంక నరసింగరావు, పత్రి సాయి కుమార్, కళ్యాణ్ సతీష్ పాల్గొన్నారు.



## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐటీ కోఆర్డినేటర్స్ ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఆఫీసులో జిల్లా ఐటీ కోఆర్డినేటర్ గాలిదేవర తమ్మేష్ ఆధ్వర్యంలో 19 నియోజకవర్గాల ఐటీ కోఆర్డినేటర్లు సమావేశమయ్యి ఐటీ టీమ్ విధి విధానాలు మరియు ఐటీ టీం మండల గ్రామ స్థాయి విస్తరణ మీద చర్చించటం జరిగింది. ఈ సందర్భంగా అస్త్ర యాప్ ని జనంలోకి ఏ విధంగా తీసుకు వెళ్ళాలి, మండల గ్రామ స్థాయిలో నిబద్ధతతో పార్టీకి పనిచేసే వాలంటీర్స్ ని ఎలా గుర్తించాలి, నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి నియోజకవర్గ ఇంచార్జిలకు ఐటీ టీం సహాయ సహకారాలు అందించే విధానాల గురించి చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమానికి 19 నియోజకవర్గాల ఐటీ కోఆర్డినేటర్స్ హాజరై వారి సలహాలు సూచనలు తెలియచేసారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022





## పద్మరాజు కుటుంబాన్ని పరామర్శించిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కణుపూరు గ్రామ వాస్తవ్యులు జనసేన కార్యకర్త అయిన మారిశెట్టి వెంకటేశ్వరరావు చిన్న కుమారుడు పద్మరాజు గత రెండు సంవత్సరాలుగా బోన్ కాన్సర్ కారణంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ మధ్యనే తుది శ్వాస విడిచారు. కణుపూరు గ్రామ జనసేన నాయకులు మారిశెట్టి త్రిమూర్తులు మరియు కర్రి దొరబాబు ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పద్మరాజు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బలరామకృష్ణ అందుబాటులో లేని కారణంగా ఆయన సతీమణి జనసేన నాయకురాలు నా సేన కోసం నా వంతు కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి కణుపూరు గ్రామంలోని వెంకటేశ్వరరావు గృహానికి వెళ్ళి సోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరితో కర్రి దొరబాబు, మారిశెట్టి త్రిమూర్తులు, ముప్పిడి వరప్రసాద్ మంచ్యాల సామియాలు, ముప్పిడి నాగరాజు, ముప్పిడి రాజు, ములపర్తి బాబి, ముప్పిడి యాకోబు తదితరులతో పాటు కణుపూరు గ్రామ జనసైనికులు పలువురు ఉన్నారు.



## వలీబాబా మహోత్సవాలలో పాల్గొన్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో వలీబాబా ఊరు మహోత్సవాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రుల అన్నసంతర్పణలో మైలవరం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మైలవరం, దసరా నవరాత్రుల సందర్భంగా కొండపల్లి రామాలయం నందు వాసవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ మోహనరావు (గాంధీ), గుడుపాటి హరికృష్ణ, పల్లపోతు బ్రాహ్మజీ, అరవింద్, మధుగుల గురవయ్య, గణేష్, మణి,రాంబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురం అమ్మవారి అన్నసమారాధనలో పితాని



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ నవరాత్రి వేడుకల్లో భాగంగా ఐ పోలవరం మండలం బాణాపురం అమ్మవారి అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సానబోయిన మల్లికార్జునరావు, ముమ్మిడివరం పట్టణ అధ్యక్షులు కడలి వెంకటేశ్వరరావు, సలాది రాజా, మురముళ్ళ గ్రామ కమిటీ కన్వీనర్ గంజా యేసు, ఐ పోలవరం గ్రామ కమిటీ కన్వీనర్ దేవు రాంబాబు, పాయసం సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఇటీవల చొల్లంగి పేటలో వర్షాలు కారణంగా విద్యుత్ వైర్ తెగిపోవడం వల్ల తెల్లవారుజామున జీవనోపాధికి వెళుతున్న మత్స్యకార మహిళ మడద సత్యవతి మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చాడం జరిగింది. అలాగే ముమ్మిడివరం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి అనసూయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబ సభ్యుల్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంట తాళ్ళరేవు మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు ముమ్మిడివరం పట్టణ అధ్యక్షులు కడలి వెంకటేశ్వరరావు, గంజా యేసు, సలాది రాజా, జి వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, చల్లంగి పేట గ్రామ కన్వీనర్ రేలంగి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గంగబాబు కుంది దుర్గాప్రసాద్, గండి అనిల్, కొమ్మోజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## దేవరపల్లి పంచాయితీలో పర్యటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం, అనంతసాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ మండలంలోని పాత దేవరపల్లి పంచాయితీలో పర్యటించి గ్రామంలోని చిన్నపాటి వర్షం పడినా గ్రామంలో వీధులన్నీ బురదమయం అవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారని, అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినా గ్రామాల్లో కనీస మౌళికవసతులు లేవని ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఓటు వేయించుకొని గెలిచిన తరువాత కనబడటం లేదని ఇప్పటికైనా నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గాని, మండల నాయకులు గాని, గ్రామ పంచాయతీ సంబంధించిన సిబ్బంది గానీ, వెంటనే గ్రామంలోని రోడ్లు, సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్, జనసైనికులు ఇంతియాజ్, షేక్ భుజ్జ సాహెబ్, ఎస్ దాని, అలీం మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మైనర్ బాలిక సంధ్యారాణి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన జనసేన




శతఘ్ని న్యూస్: కదిరి, తనకల్లు మండల పరిధిలోని బొంతలపల్లి పంచాయతీ ఎర్రబల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక సంధ్యారాణి ఆత్మహత్య చేసుకొన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక జనసేన నాయకులు అలాగే జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల పిసిసి సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భైరప్రసాద్ ఆ కుటుంబానికి ఫోన్ కాల్ ద్వారా సుధారాణి తల్లిదండ్రులతో మాట్లాడి ఈ బాధాకర సంఘటనకు విచారిస్తున్నాం మేము ఎప్పుడూ మీకు అండగా ఉంటామని నిందితుడికి కఠినంగా శిక్షపడేలా చూస్తామని అధికారులపై ఒత్తిడి తెస్తామని భరోసా కల్పిస్తూ మాట్లాడడం జరిగింది. ఉమ్మడి జిల్లా జనసేన నాయకులు శ్రీ సత్యసాయి జిల్లా కార్యక్రమాల నిర్వాహక కమిటీ సభ్యులు ఫయాజ్ , తనకల్లు మండలం జనసైనికులు మైనార్టీలు నాయకులు మన్సూర్ కాలేషా, మస్తాన్, ముబారక్, పాల్గొన్నారు. ఆత్మహత్యకు కారణమైన నల్లచెరువు మండలానికి చెందిన ఇంతియాజ్ పై దిశా డిఎస్పి చేత విచారణ జరిపించాలని ఆ కుటుంబానికి న్యాయం చేకూర్చి కఠినంగా శిక్షించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022









SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022


# జనసేనతో నా ప్రయాణం ...



**"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!**

**జనసేన అధినేత ఆశయాలు మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ స్థాపించిన నాటి నుండి జనసేన జెండా చేతపట్టి జనసేనాని ఆశయాలను నిరంతరం ప్రజలలోకి తీసుకెళ్ళేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న రాజమండ్రి రూరల్ కి చెందిన నిస్వార్ధ జనసైనికులు "కాళిదాసు" గారితో ఈనాటి మన "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.**

**శతఘ్నిన్యూస్:** నమస్కారం కాళిదాసు గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపధ్యం గురించి చెప్పండి?
**కాళిదాసు:** నమస్తే సార్... మాది మొక్కలకి, పువ్వులకు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లాలోని, కడియం మండలం, కడియపులంక. నాన్నపేరు అప్పారావు. ఆయన వ్యవసాయ కూలీ, అమ్మ పేరు అమ్మయమ్మ. 40 సంవత్సరాల క్రితం శ్రీకాకుళం జిల్లా నుండి వలస వచ్చి ఇక్కడ స్థిరపడ్డాం.

**శతఘ్నిన్యూస్:** అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?
**కాళిదాసు:** ప్రత్యేకించి ఫలానా కారణం అంటూ ఏదీలేదు కానీ, స్ఫూర్తి మాత్రం మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి గారు. ఆనాడు ఆయన పిఎంగా ఉన్నప్పుడు పార్లమెంటులో జరిగిన బలపరీక్షలో కేవలం మెజారిటీ ఉంటే ఇంకొక నాలుగేళ్ళు ఆయనే పిఎంగా కొనసాగే అవకాశం ఉండి కూడా, ఏ ఒక్క ఎంపీని ప్రలోభ పెట్టకుండా ఏకంగా పదవినే వదిలేసిన గొప్ప నిజాయితీపరుడు శ్రీ వాజ్ పాయ్ గారు. ఆ తర్వాత సామాజిక న్యాయం ప్రధాన ఎజెండాగా రాజకీయాల్లోకి వచ్చిన అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి గారు.




**శతఘ్నిన్యూస్:** జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?
**కాళిదాసు:** 14 మార్చి 2014 సంవత్సరంలో పవన్ కళ్యాణ్ గారు పార్టీ ప్రకటించిన వెంటనే జనసేన పార్టీ జెండా చేత పట్టిన లక్షలాదిమంది యువతలో నేనూ ఒకడిని. నేటికి, ఏ నాటికీ ఆయన వెంట ఈ రాజకీయ పయనం సాగుతూనే ఉంటుంది.

**శతఘ్నిన్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?
**కాళిదాసు:** మొట్టమొదటిది ఆయన నిజాయితీ. దేశంలోని రాజకీయ నాయకులను అందర్నీ పరిశీలించండి ఆయన లాంటి నిజాయితీ గల నాయకుడు మరొకరు కనబడరు. రెండవది ఓటమి ఎదురైనా కృంగిపోకుండా వెంటనే జన బాహుళ్యానికి చొచ్చుకొచ్చిన తీరు అమోఘం. మూడవది, మిగిలిన పార్టీల నాయకుల్లా వ్యక్తిగత విమర్శలు ఆయన చెయ్యరు. కేవలం సిద్దాంతాల మీదే మాట్లాడతారు. ఇంతకన్నా గొప్ప నాయకత్వ లక్షణాలు వేరే ఏముంటాయి.




**శతఘ్నిన్యూస్:** జనసేన పార్టీ సిద్ధాంతాలపై మీ అభిప్రాయం ఏమిటి?
**కాళిదాసు:** ప్రజల్ని కుల, మత, ప్రాంతాల వారీగా "విభజించి పాలించు" అనే సూత్రం మీద పాలన సాగిస్తున్న నేటి రాజకీయ పార్టీల కాలంలో,

1. కులాలను కలిపే ఆలోచనా విధానం.
2. మతాల ప్రస్తావన లేని రాజకీయం.
3. భాషలను గౌరవించే సంప్రదాయం.
4. ప్రాంతీయతని విస్మరించిన జాతీయవాదం అనే సిద్ధాంతాలతో పార్టీని నడపడమంటే మామూలు విషయంకాదు. అందులోనూ అభివృద్ధి పేరుతో కార్పొరేట్ కంపెనీల కోసం పచ్చని పంటపొలాలను, అడవుల్ని ధ్వంసం చేస్తున్న ఈ రోజుల్లో ఏకంగా పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం అనే సిద్ధాంతాన్ని పొందు పరిచిన ఏకైక పార్టీ "జనసేన పార్టీ". ఈ విషయంలో ప్రజలంతా పార్టీలకు అతీతంగా పవన్ కళ్యాణ్ గారిని అభినందించాలి.


**శతఘ్నిన్యూస్:** మీ నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?
**కాళిదాసు:** గత అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన దాదాపు 43వేల ఓట్లు సాధించిన అసెంబ్లీ సెగ్మెంట్ **కొనసాగింపు తదుపరి పేజీలో...**

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




ఆదివారం, 09 అక్టోబర్ 2022

ఇది. అంతేకాకుండా గత సంవత్సరం జరిగిన పంచాయితీరాజ్, స్థానికసంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలపర్చిన అభ్యర్థులు రికార్డ్ స్థాయిలో ఏకపక్ష విజయాలు సాధించిన నియోజకవర్గం ఇది. ఇక్కడ పార్టీని నడిపిస్తున్న శ్రీ కందుల దుర్గేష్ గారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా ఉండడమే కాక, రాష్ట్రస్థాయి నాయకులు కావడం జనసేనకి మొదటి సానుకూలాంశం. ఆయనపట్ల ప్రజల్లో మంచి మనసున్న నాయకుడనే భావన చాలా బలంగా ఉంది. అంతే కాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన విజయం సాధించే స్థానాలలో రాజమండ్రి రూరల్ ముందు వరసలో ఉంటుందని ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు.




**శతఘ్నిన్యూస్:** పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?

**కాళిదాసు:** సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే మనస్తత్వం నాది. ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు నా దృష్టికి వస్తే ఖచ్చితంగా స్థానిక నాయకత్వం మరియు ప్రజల సహకారంతో వైద్యానికి అవసరమైన డబ్బులు అందించిన కార్యక్రమాలు చాలా చెప్పట్టడం జరుగింది. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు, రక్తదానం విషయంలోనూ నావంతు సహాయం చెయ్యడానికి ఏనాడూ వెనుకాడలేదు.



**శతఘ్ని న్యూస్:** పార్టీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అధినేత తలపెట్టిన “నా సేన కోసం నా వంతు” ను ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నారు?

**కాళిదాసు:** “నా సేన కోసం నా వంతు” కార్యక్రమంలో భాగంగా నా వంతు సహాయం చేస్తూనే నాకు తెలిసిన వాళ్లచేత, స్నేహితుల చేత, కొంతమంది జనసైనికుల చేత వాళ్లకు తోచినంత సహాయం చేయించడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజున స్థానిక నాయకులు భారీఎత్తున చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం కూడా జరిగింది.

**శతఘ్ని న్యూస్:** రాజమండ్రి రూరల్ లో జనసేనను బలోపేతం చేయడానికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు? జనసేనలోకి ఇతర నాయకులను ఆహ్వానించే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?

**కాళిదాసు:** గత సెప్టెంబర్ 2న పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా, నియోజకవర్గ ఇంచార్జి శ్రీ కందుల దుర్గేష్ గారి సమక్షంలో దాదాపు 40 మందిని జనసేన పార్టీలో చేర్పించడం జరిగింది. ఇంతకుముందు వేరే పార్టీలలో ఉంది నాతో విభేదించిన వాళ్ళే ఈరోజు నాతో కలిసి జనసేనలో ప్రయాణం సాగిస్తుంటే చాలా ఆనందంగా ఉంది. కొంచెం వీలు కుదిరినా కానీ నా చుట్టుప్రక్కల వారికి జనసేన పార్టీ ఆవశ్యకతను వివరించడానికే ప్రయత్నిస్తుంటాను. ఇక పార్టీలోకి నాయకులను ఆహ్వానించే ప్రక్రియ అంటారా.. దానికి స్థానికంగా మన పార్టీలో చాలా పెద్దపెద్ద నాయకులు ఉన్నారు. ఆ విషయం వారి పరిధిలోది. వాళ్ళు ఖచ్చితంగా ఆ ప్రక్రియ నిరంతరం చేపడుతూనే ఉంటారు.

**శతఘ్ని న్యూస్:** జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**కాళిదాసు:** సొంత అన్నదమ్ములే ఆస్తుల కోసం తగాదాలు పడుతున్న ఈరోజుల్లో కౌలురైతుల కుటుంబాల కోసం ఏకంగా 30 కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వడమనేది మామూలు విషయంకాదు. వ్యవసాయానికి గిట్టుబాటు ధర రాక అప్పుల ఊబిలోకి కూరుకుపోయి, అవి తీర్చలేక బలవన్మరణానికి పాల్పడుతున్న రైతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ నేడు అది జరగడం లేదు. అటువంటి తరుణంలో వాళ్ళకి అండగా ఉంటూ, వాళ్ళని ఆదుకుంటూ పవన్ కళ్యాణ్ గారు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఘంటాపథంగా చెప్పొచ్చు.



**శతఘ్ని న్యూస్:** దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

**కాళిదాసు:** జనసేనపార్టీ చెప్పట్టిన క్రియాశీలక సభ్యులకు ఒక్కొక్కరికీ 5 లక్షల రూపాయల బీమా సౌకర్యం అనేది దేశంలోనే ఏ పార్టీ కూడా వారి కార్యకర్తల కోసం చేపట్టలేదు. ఇది క్రియాశీలక జనసైనికులను దృష్టిలో పెట్టుకొని వారి కుటుంబానికి ఎంతోకొంత అండగా ఉండాలని పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న గొప్ప నిర్ణయం. రాష్ట్రంలోని చాలా ప్రాంతాలలో జనసైనికుల మీద ప్రత్యర్థి పార్టీల వాళ్లు దాడులు చేస్తూనే ఉన్నారు. అయినా భయపడకుండా జనసైనికులు అన్యాయాలను ఎదుర్కొంటూ ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు చూస్తూనే ఉన్నాం. అటువంటి వారి కుటుంబాలను ఈ క్రియాశీలక సభ్యులకు భీమా కార్యక్రమం ఎంతోకొంత ఆదుకుంటుంది.

**శతఘ్ని న్యూస్:** జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

**కాళిదాసు:** జనవాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే చాలామంది తమకు మేలు జరిగిందని చెప్పడం మనం కళ్ళారా చూస్తూనే ఉన్నాం. ఈ మధ్యకాలంలో ఒక సైనికుడి భూమిని రాజకీయ నాయకులు ఆక్రమించుకున్నారని, ఆ సైనికుడు పవన్ కళ్యాణ్ గారి దగ్గరకు వచ్చి మీరే న్యాయం చేయాలి సార్ అని విన్నవించుకుంటే కేవలం అతని సమస్యని “జనవాణి” కార్యక్రమం ద్వారా తీర్చిన విధానం మనమంతా చూసాం. ఇటువంటి సమస్యల్ని “జనవాణి” కార్యక్రమం ద్వారా చాలా పరిష్కరించడం జరిగింది.

**శతఘ్ని న్యూస్:** మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

**కాళిదాసు:** వీలైనంత వరకూ జనసేన పార్టీని మరింత బలమైన శక్తిగా తయారుచేసే ప్రక్రియలో భాగంగా పార్టీ ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా సరే అందులో ఖచ్చితంగా భాగస్వామిని అవుతా.., ముందుముందు మరింత ఎక్కువ సమయం పార్టీకోసం కేటాయించాలి అనుకొంటున్నాను. పవన్ కళ్యాణ్ గారి లక్ష్యం సాకారమయ్యే వరకు నా శక్తివంచన లేకుండా పార్టీకోసం పనిచేస్తూనే ఉంటా.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 అక్టోబర్ 2022







**శతఘ్నిన్యూస్:** త్వరలో పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

**కాళిదాసు:** నిజం చెప్పాలంటే ఇంకా చాలా ప్రాంతాల్లో మన పార్టీకి స్థానిక నాయకత్వలేమి వలన ఆక్కడి జనసైనికుల్లో నిస్తేజం ఉంది. ఒక్కసారి జనసేనాని బస్సుయాత్ర మొదలు పెట్టాక ప్రతి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, ఇతర పార్టీల నుండి జనసేనలోకి వలసలు ఊపందుకుంటాయి. పార్టీ అధికారంలోకి రావాలంటే పార్టీ సిద్ధాంతాలు, ప్రజల తరపున చేస్తున్న పోరాటాలు ఖచ్చితంగా ప్రజలకు తెలియాలి. కానీ ఎటువంటి మీడియా సహకారంలేని ఈ తరుణంలో పవన్ కళ్యాణ్ గారు నేరుగా ప్రజాబాహుల్యంలో ఉండడం తప్పనిసరి. ఈ బస్సుయాత్ర సమయంలో ఖచ్చితంగా జనసేన పొలిటికల్ గ్రాఫ్ అమాంతం పెరుగుతుంది. అదే సమయంలో పెద్దపెద్ద నాయకులు జనసేన పార్టీ కండువాలు కప్పుకొంటారు.

**శతఘ్నిన్యూస్:** జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

**కాళిదాసు:** వెళ్ళగలుగుతున్నారు. జనసేనకు మీడియా సపోర్ట్ లేకపోయినా మీలాంటి వాళ్ళ సపోర్ట్ వలన పార్టీ చాలా బలంగా గ్రామాల్లో విస్తరించింది. ఇంకొక విషయం ఏంటంటే మీడియా ఛానళ్ల కంటే సోషల్ మీడియా ఇప్పుడు ప్రజలకు చాలా దగ్గరైంది. ఒక్క రూపాయి కూడా ఆశించకుండా సోషల్ మీడియాలో జనసేన పార్టీ భావాలను, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే జనసైనికులు పార్టీకి కొండంత బలం. ఒకప్పుడు జనసేన పార్టీ అంటే కేవలం యువకులు మాత్రమే ఉంటారు అనుకునేవాళ్లు. కానీ ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడికి వెళ్ళినా మహిళలు, పెద్దవాళ్ళు జనసేన పార్టీ కార్యక్రమాలని, పవన్ కళ్యాణ్ గారిని ప్రశంసిస్తున్నారు. జనసేనాని ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు అందరూ వ్యక్తపరుస్తున్నారు.



**శతఘ్నిన్యూస్:** 2024లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

**కాళిదాసు:** ఖచ్చితంగా జనసేనకి అనుకూలంగా ఉండే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. కాకపోతే అందుకోసం పార్టీ అధినాయకుడి వేగాన్ని అన్ని నియోజకవర్గాల ఇంచార్జులు, నాయకులు అందుకోవాల్సిన అవసరం ఉంది. అలా అందరూ కలిసికట్టుగా పని చేసిన రోజు జనసేన విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు.



**శతఘ్నిన్యూస్:** శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**కాళిదాసు:** ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం పవన్ కళ్యాణ్ గారి కోసం, జనసేన పార్టీకి అధికారం కోసం సొంత డబ్బుని, విలువైన సమయాన్ని కేటాయిస్తున్న “శతఘ్ని న్యూస్” ని ఎంత పొగిడినా తక్కువే. పార్టీ కార్యక్రమాలను, విధానాలను ప్రజలకు చేరవేసేందుకు మీరు చేస్తున్న నిస్వార్థ సేవకి మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నాను. ప్రజలకు ఇంకా బాగా చేరువయ్యేందుకు త్వరలోనే ఒక యూట్యూబ్ చానల్ తీసుకురావాలని మిమ్మల్ని సవినయంగా కోరుతున్నాను.

**శతఘ్నిన్యూస్:** పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

**కాళిదాసు:** మనరాష్ట్రంలో గత 30 సంవత్సరాల పరిపాలన చూసుకొంటే దాదాపు 25 సంవత్సరాలు ఆ రెండు కుటుంబాలే పాలించాయి. వాళ్ళు ఆర్థికంగా అంబానీకి పర్యాయపదంగా మారారు కానీ, నమ్మి ఓట్లేసిన ప్రజల జీవన ప్రమాణాలు నానాటికీ నేలవైపు చూస్తున్నాయి. సంక్షేమం పేరుతో మనల్ని మోసం చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో నిలబెడుతున్నారు. ఇటువంటి సమయంలో సినీ రంగంలో రాజభోగాలు అనుభవించే వ్యక్తి, సర్వస్వం వదులుకొని ప్రజల కోసం, ప్రజల తరపున నిలబడడానికి వచ్చాడని గ్రహించి ప్రజలందరూ ఒక్కసారి జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అవకాశాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఆయనకు అధికారమిస్తే అద్భుతాలు చెయ్యకపోవచ్చు. కానీ ఖచ్చితంగా మన రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు నడిపే “జనరంజక పాలన” మాత్రం తీసుకొస్తారు.

**శతఘ్నిన్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్నిన్యూస్ టీం తరపున ధన్యవాదములు కాళిదాసు గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.**







